

# హాస్య వల్లరి



## నెలనెలా నవ్వుల పండగ

## మల్లాది వెంకటకృష్ణమూర్తి స్పెషల్

బీసెంట్ రోడ్ లో నడుస్తుండగా ఓ అందమైన అమ్మాయిని చూసిన కుర్రాడు

“టైమెంత?” అని అడిగాడు.

“పదినిమిషాల తక్కువ మూడు “ చెప్పిందా అందమైన యువతి.

“సరిగ్గా మూడు గంటలకు మీరు నన్ను ముద్దు పెట్టుకోవాలి” అని కొంటెగా చెప్పి వెంటనే పరుగు లంకించుకున్నాడా కుర్రాడు.

ఆ అమ్మాయి కోపంతో అరుస్తూ అతని వెంటపడింది.ఆమె స్నేహితురాలొకామె తారసపడి అడిగిందా అమ్మాయిని “ఏమిటి విశేషం?” అని.

“ఆ పరిగెత్తే వాడు ఇందాక నన్ను టైం అడిగాడు. చెప్తే మూడు గంటలకు నేను వాడిని ముద్దు పెట్టుకోవాలని చెప్పి పారిపోతున్నాడు.”

“అలాగా! అయినా పరుగు దేనికి? మూడుకి ఇంకా ఐదు నిముషాలుంది” చెప్పిందా స్నేహితురాలు..!!

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

ఆఫీసరు: ఎవర్రా ఈ ఎండిపోయిన పూలు ఈ కుండీలో పెట్టారు?

భార్య: ఎందుకలా కేకలేస్తారు నేనే పెట్టాను.

ఆఫీసరు: "ఆహా! ఏం సువాసన".

"నీకింత జ్ఞాపక శక్తి ఎక్కడిదోయ్?"

"ఆ ఏముంది? ఒకరోజు మా ఆవిడ సినిమా కెళ్దాం, ఆఫీసు నుండి త్వరగా రమ్మంది. నేనా సంగతి మర్చిపోయి లేటుగా ఇంటికెళ్ళా.. అంతే! అప్పట్నించి"

"ఏంటండీ డైరక్టరుగారూ! రాత్రి మీ నాటకంపై ప్రేక్షకులు రాళ్ళు వేశారట. నాటకం బాగో లేదా?"

"ప్రేక్షకులు బాగోలేరు."

శానిటరీ ఇన్‌స్పెక్టర్ హోటలులో పదార్థాలు తనిఖీ చేసి "ఈ మంచినీళ్ళ బిందెల మీద మూతలు పెట్టలేదేమయ్యా? మీ హోటలు మీద పైకి రాయమంటారా?" అని బెదిరించాడు.

"మనం మాత్రం బావులకి మూతలు పెడుతున్నామా సార్" అన్నాడు చేతులు నలుపుతూ ఆ హోటలు యజమాని.

"వదినా! ఓ చిట్టెడు కాఫీపొడి అరువిస్తారా?" అంటూ వచ్చింది నారాయణమ్మ.

"అబ్బే ఎక్కడిదొదినా! అయిపోయి పదిరోజులవుతోంది. ఉంటే నీకు కాకుంటే ఎవరికిస్తాను చెప్పు" అంది నారాయణమ్మ బాధగా.

"అన్నట్టు వదినా ఈ చీర ఎప్పుడు కొన్నావ్? ఈ చీరలో కళకళలాడిపోతున్నారంటే నమ్మండి. మీ వల్ల ఈ చీరకే అందమొచ్చినట్లుంది అన్నట్టు ఇక నే వెళ్ళొస్తాను" అంది బయలుదేరుతూ నారాయణమ్మ.

"ఉండండి వదినా! కాఫీ పొడి ఇస్తాను" అంటూ పైకి లేచింది నారాయణమ్మ సంతోషంతో.

ఒక ప్రియుడు ధైర్యం చేసి తన ప్రియురాలి తండ్రిని కలుసుకుని మెల్లిగా అసలు విషయం బయట పెట్టాడు.

"నేను మీ అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను" అని.

"పెళ్ళయితే ఒక కుటుంబాన్ని పోషించగల శక్తి నీకు వుందా?" అనడిగాడు పిల్లతండ్రి చాలా సీరియస్‌గా.

"ఉంది" అన్నాడు ప్రియుడు తనమీద నమ్మకంతో.

"అయితే మా కుటుంబంలో మొత్తం పదిమంది" అన్నాడు మరీ సీరియస్‌గా ఆ కాబోయే మామగారు.

అనేక స్టేజి నాటకాలు వేసి సినిమాలో నటించాలనే కుతూహలంతో తనకున్న ఆస్తినంతా అమ్మి పదివేలు ఎదురిచ్చి సినిమాలో నటిస్తున్న వెంకారావును చిల్లర పత్రికల జర్నలిస్టు ఇంటర్వ్యూ చేస్తున్నాడు.

"చూడండి వెంకస్‌గారూ! మీరు ఎన్నో నాటకాలు వేశారు కదా! నాటక నటనకు, సినిమా నటనకు మీరు కనిపెట్టినా తేడా ఏమిటి?" అనడిగాడు.

"సినిమాల్లో నటించేటప్పుడు ఎలాంటి గోలగానీ, ఏవైనా వస్తువులు పైనబడటంగానీ జరగదు" అన్నాడు వెంకస్ తన అనుభవాన్ని పురస్కరించుకుని.

"మీ అబ్బాయి రూపాయి బిళ్ళ మింగినప్పటినుంచీ, ఆయనెవరో పాపం అబ్బాయి ఆపరేషను గూర్చి ఆతురత పడుతున్నారు. ఆయన మీ బంధువా?"

"కాదండి ఆయన మా ఎదురింటాయన. మా అబ్బాయి మింగిన రూపాయి బిళ్ళ ఆయనదే. ఆపరషనయితే తీసుకొనిపోవాలని ఆయన తపన."

లక్షాధికారి అప్పులయ్య చాలా పిసినారి. ఎప్పుడైనా దేవుడి సినిమాకెళితే చివరి టిక్కట్టుకే పోయేవాడు.

ఉండబట్టలేక ఒకరోజు ఆయన స్నేహితుడు అడిగేశాడు.

"చూడండి అప్పలయ్యగారు, మీకింత డబ్బుంది గదా! మరి ఎందుకెప్పుడూ తక్కువ రేటుకే వెళతారు. మీలా మాకూ డబ్బుంటే రిజర్వుడులో కూర్చుని రోజుకొక సినిమా చూసేవాళ్ళం కదా!" అన్నాడు.

"పైక్లాసుకు పోలేక కాదు. కాకపోతే నాకు దూరపు వస్తువులు సరిగా కనిపించవు" అన్నాడు అప్పలయ్య.

"మీ హోటల్లో వేణ్ణీళ్ళు, చన్నీళ్ళు దొరుకుతాయా?"

"ఎందుకు సార్? ఎండాకాలం వేణ్ణీళ్ళు, చలికాలం చన్నీళ్ళూ మా హోటలు ప్రత్యేకత."

ఓ పిసినారి రైతు డాక్టరు పశుపతి దగ్గరకొచ్చాడు.

"చూడండి డాక్టర్. వీడు నా బావమరిది. వీడీమధ్య కుక్కలాగా తయారయ్యాడు. అన్నీ కుక్క చేష్టలే" అన్నాడు.

"ఇదెప్పట్నించీ?" అన్నాడు డాక్టర్.

"ఆరు నెలలుగా" అన్నాడు రైతు.

"మరిప్పుడా తీసుకుని రావడం?" అన్నాడు డాక్టరు కోపంగా.

"ఏ చేయమంటారండీ. ఏదో ఇల్లు కాపలా కాస్తున్నాడు కదా అని వూరుకున్నాను. కానీ ఈ మధ్య కరవడం కూడా మొదలెట్టాడు. అందుకని" అన్నాడా రైతు.

"ఏమయ్యా, జడ్జీగారింటికి నిన్న నువ్వు బ్రాందీ బాటిల్ పంపావట. మరి నీకు కేసు గెలవాలని లేదా? ఆయన నిప్పులాంటి మనిషి కదా!"

"నేనేం పిచ్చివాణ్ణనుకున్నారా? ఆ బాటిలు మన ఎగస్పార్టీవాళ్ళు పంపినట్లు పంపాన్లే"

"ఏంటోయ్ సర్వరూ మీ హోటల్లో వడలు చిన్నవిగా, చిల్లు పెద్దవిగా వున్నాయ్?"

"మా హోటల్లో వడలు చేసే అతని చేయి చిన్నది, వేళ్ళు పెద్దవి సార్."

ఒక కబుర్లరావు ప్రతి విషయం తనకే తెలుసునన్నట్లు మాట్లాడుతూ వుంటాడు. అలాంటి రావుగారికి ఒక అమాయకరావుగారు కనిపించారు.

"ఏమండోయ్ రావుగారూ! ప్రపంచంలో చావులు ఎలా వున్నాయో తెలుసా? రోజూ ఎందరు చస్తున్నారంటే నేను గాలి పీల్చి వదిలినప్పుడల్లా ఒకరు చనిపోతున్నారన్నమాట" అన్నాడు కబుర్ల రావు పోజు పెట్టి.

"అలాగా పాపం మరి ఏదైనా మంచి టూత్ పేస్టు వాడకపోయారా" అన్నాడు అమాయకరావు.

COMMENTS